
క్లుప్తంగా

నేడు శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో శ్రావణమాస ఉత్సవం



గన్నవరం: స్థానిక పాతగన్నవరంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయం శ్రావణమాసం రెండవ శుక్రవారం జరిగే ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మానుపూజలు, శ్రీలక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ తెలిపారు. మధ్యాహ్నం నుండి గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రభ బండ్లతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారని వివరించారు. సాయంత్రం శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక వాహనంపై గ్రామోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఆర్థిక సాయం

కంకిపాడు: సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని చలివేంద్రపాలెం సర్పంచ్ బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి అన్నారు. గ్రామంలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడుగా పనిచేసిన గణపవరపు వీరభద్రరావు మృతి చెందటంతో ఆయన సతీమణి మార్తమ్మకు గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. తొలుత ఆమెను సత్కరించి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా రామిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్



గన్నవరం: గన్నవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బీవీ శివప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చిన వరప్రసాద్‌ను ఏలూరు రేంజ్‌కు పంపించారు. ఆయన స్థానంలో ఏసీబీలో పనిచేస్తున్న శివప్రసాద్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన సీఐ శివప్రసాద్‌ను స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణపై దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

ఉయ్యూరు: అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి చెందిన సంఘటనపై ఉయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు...మండలంలోని గండిగుంట గ్రామ పంచాయతీ కాటూరు రోడ్డు పల్లవి అపార్ట్‌మెంట్‌లో చాపల వీరరాఘవయ్య (75) నివాసం ఉంటున్నాడు. వీరరాఘవయ్య మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో సెల్‌ఫోన్ విడిచిపెట్టి కనిపించకుండా వెళ్లిపోయాడు. అదే గ్రామంలో ఉండే వీరరాఘవయ్య కుమారుడు మహేశ్వరరావు అపార్ట్‌మెంట్‌కు వచ్చి తండ్రి కోసం ఆరా తీశాడు. గురువారం మధ్యాహ్నం స్థానిక మార్కెట్ యార్డు సమీపంలోని పంట బోదెలో మృతదేహం ఉండటంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు వీరరాఘవయ్యగా గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వెల్‌నెస్ సెంటర్‌కు రిఫ్రిజిరేటర్ బహూకరణ



ఉంగుటూరు: నందమూరు హెల్త్ వెల్నెస్ సెంటర్‌కు అనగాని చారిటబుల్ ఫౌండర్ అనగాని సురేష్ గురువారం రిఫ్రిజిరేటర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో ఓ వ్యక్తి పాముకాటుకు మరణించాడని, వెల్‌నెస్ సెంటర్‌లో మందులు నిల్వ ఉంచేందుకు రిఫ్రిజిరేటర్ లేదని తెలుసుకుని తన సొంత నిధులతో రిఫ్రిజిరేటర్‌ను వితరణగా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇందుపల్లి పీహెచ్‌సీ డాక్టర్ సుబ్బారావు, ఎంపీటీసీ తలశిల ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు గుణదల - వీటీపీఎస్ 220 కేవీ లైన్ ఆధునికీకరణ పనులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): గుణదలలోని ఏపీ ట్రాన్స్‌కో 220 కేవీ ఉపకేంద్రం, వీటీపీఎస్ మధ్య ఉన్న విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులను శుక్రవారం చేపట్టనున్నట్లు గుణదల ఓఅండ్ఎం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.ఈశ్వరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా వీటీపీఎస్ - గుణదల లైన్‌లో ఒక సర్క్యూట్ విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తామన్నారు. దీని వలన విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఒక వేళ అత్యవసర పరిస్థితి ఏర్పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగవచ్చునని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

మెరిసి మురిసిన మువ్వన్నెల పతాకం

భారతదేశంలో ప్రతి పౌరుడి ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే త్రివర్ణ పతాకం వాడవాడలా రెపరెపలాడింది. ప్రజల్లో దేశభక్తి ఉప్పొంగింది. ఏడున్నర దశాబ్దాలు దాటినా నాటి స్ఫూర్తిని తలచుకుంటూ వేడుకలు జరుపుకొంటున్న తన బిడ్డలను చూసి భరతమాత గర్విస్తోంది. మువ్వన్నెల పతాకం మెరిసి మురిసింది. పెనమలూరు నియోజకవర్గంలో గురువారం స్వాతంత్ర్య దిన సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



తాడిగడప మున్సిపాలిటీలో స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు

పెనమలూరు: పెనమలూరు మండలంలో గురువారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడిగడప మున్సిపాలిటీలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కానూరు సనత్‌నగర్‌లో జాతీయ జెండాను బోడె ప్రసాద్ ఎగురవేశారు. టీడీపీ నేతలు వెలగపూడి శంకర్‌బాబు, అనుమోలు ప్రభాకరరావు పలువురు పాల్గొన్నారు. పోరంకి విజ్ఞాన భారత్ పాఠశాల, గ్రీన్ స్కూల్‌లో కూడా ఎమ్మెల్యే ప్రసాద్ జాతీయ జెండాలను ఎగుర వేసి విద్యార్థులతో కలిసి స్వాతంత్ర దిన వేడుకల్లో పాల్గొన్నారు.

కానూరులో...

కానూరు సనత్‌నగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు సిద్ధిక్ ఆధ్వర్యంలో 31వ వార్డులో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. కానూరు అశోక్ జిమ్, మాతృహృదయ్ స్వచ్ఛంద సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఫాదర్ తాళ్లూరి ఆనంద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కానూరు, కామయ్యతోపు, తాడిగడప, పోరంకి ప్రాంతాల్లో జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో క్రీడాకారులు, సంస్థల సభ్యులు పాల్గొన్నారు. తాడిగడప గ్రీన్ సిటీలో కమిటీ అధ్యక్షుడు శేషగిరిరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అన్నాబత్తుల శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, సభ్యులు పాల్గొన్నారు. కానూరు సిద్ధార్థ ఆదర్శ పాఠశాలలో, వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలలో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. మండల పరిధిలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికనగర్‌లో సీపీఎం సీనియర్ నాయకుడు నారిన వెంకట్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తి, సీహెచ్. రాంబాబు, పి.సత్యనారాయణ, మందూరు రోహిత్ పాల్గొన్నారు.

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు వరి శ్రీదేవి, సర్నాల బాలాజీ గంగారత్నం, రాచమళ్ల పూర్ణచంద్రరావు, శీలం రంగారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రసాదంపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సర్నాల బాలాజీ గంగారత్నం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. నిడమానూరు పంచాయతీ కార్యాలయం వద్ద పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ శీలం రంగారావు బహుమతులు అందజేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ మండలంలో...

విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కె.సువర్ణ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో డెప్యూటీ తహసీల్దారు షేక్ సలామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నున్న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి కాటూరి సరళ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పాతపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి దేవగిరి సుజాత, పి.నైనవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి బట్టా సోమయ్య, అంబాపురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి గండికోట సీతయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాతపాడు పంచాయతీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు బొంతు శ్రీనివాసరెడ్డి, నున్న పీఏసీఎస్ వద్ద సొసైటీ ముఖ్య కార్యదర్శి తాడంకి రమేష్,



చిన అవుటపల్లి మెడికల్ కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ భీమేశ్వర్



ఉయ్యూరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

గన్నవరంలో ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

గన్నవరం: స్వాతంత్ర్య దిన వేడుకలను గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఆర్ కిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వాకర్స్ సభ్యులు మువ్వన్నెల జెండా రంగుల టీ షర్టులను ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వైస్ ఎంపీపీ-2 కాలగడ్డ శివనాగరాజకుమారి, పలువురు ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. కేసరపల్లి ఎంపీపీ, జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ జెండాను జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి ఎగురవేశారు. స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో కమిటీ సభ్యుడు చిమట రామారావు, వీఎస్. సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థి శారద, ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్, స్పందన మానసిక వికాస కేంద్రంలో విశ్రాంత అధ్యాపకులు గన్నె వెంకట్రావు పతాకావిష్కరణ చేశారు. జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఉప సర్పంచ్ పాలడుగు నాని, రైతు బజార్‌లో ఎంపీటీసీ సభ్యుడు మద్దినేని వెంకటేశ్వరరావు, అజ్జంపూడిలో వైస్ ఎంపీపీ సుధీర్, సర్పంచ్ కంచర్ల చిన్నా పాల్గొన్నారు.

కంకిపాడులో పంద్రాగస్టు వేడుకలు

కంకిపాడు: కంకిపాడు మండలంలో గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కంకిపాడు పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సీఐ జె.మురళీకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో వి.భావన్నారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారు త్రినాథ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడవర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో చిగురుపాటి వరప్రసాద్ స్ఫూర్తితో విద్యార్థులకు రూ.12 వేలు ఉపకార వేతనాలు అందించారు. కంకిపాడు పంచాయతీ, జెడ్పీ పాఠశాల, గ్రంథాలయం, గన్నవరం రోడ్డు కూడలిలోని సింహాల బొమ్మ సెంటరులో జరిగిన వేడుకల్లో సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ మాజీ చైర్మన్ మేడంద్రావు కుటుంబరావు, జగన్నాధపురం సర్పంచ్ పిన్నబోయిన శ్రీనివాసరావు, నాయకులు గుజ్జుల కోటేశ్వరరావు, బాకీ రాజు, మరియబాబు, బాకీ చంటి పాల్గొన్నారు. కోలవెన్ను ఉపసర్పంచ్ కంచర్ల వెంకట్రావ్ విద్యార్థులకు పెన్నులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు విజయ చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ వక్కలగడ్డ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మద్దూరు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ చిప్పల రామదాసు, ఎంపీటీసీ వడుగు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ గొంది శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈడుపుగల్లులో మాజీ ఎంపీపీ దేవినేని రాజా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు సచివాలయ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ ఉదయభాస్కర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు. వణుకూరు జగనన్న లే అవుట్ (వీఎంసీ)లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ చక్కా విజయ, గోపీకృష్ణ దంపతులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

గన్నవరం రూరల్‌లో...

గన్నవరంరూరల్: మండలంలోని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాక ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. వీరపనేనిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి జాతీయ పతాకం ఎగురవేశారు. తెంపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట, ఎంపీపీ స్కూల్ ఆవరణలో సర్పంచ్ కొలుసు శిరీష జాతీయ పతాకాలు ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలలు, సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ భీమేశ్వర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. డాక్టర్ సి శోభనాద్రి స్కూల్, కాలేజ్ ఆవరణలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.వందన జాతీయ పతాకం ఎగురవేశారు. చిక్కవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అన్నే లక్ష్మణరావు జాతీయ పతాకం ఎగురవేశారు. ముస్తాబాద నవభారత్ హైస్కూల్ వద్ద ప్రిన్సిపాల్ షేక్ జాకీరా సుల్తానా, కరస్పాండెంట్ షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగాయి.

బాపులపాడు మండలంలో...

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలంలో గ్రామగ్రామాన స్వాతంత్ర్యదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకుల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. హనుమాన్‌జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ కేవీఎస్ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఏడీఎల్ జనార్దన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం చేశారు. నూజివీడు రోడ్డులోని బాపులపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 78 అడుగుల పొడవైన భారీ జాతీయ జెండాను చేబూని ప్రధాన రహదారుల్లో ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీలో ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు పాల్గొన్నారు. భారతమాత, జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. రేమల్లె, వీరవల్లి, వేలేరు జెడ్పీ హైస్కూళ్లలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో విద్యార్థులకు దాతల సహకారంతో నగదు బహుమతులు పంపిణీ చేశారు. మల్లవల్లి ఎంపీపీ స్కూల్‌కు గోరిపర్తి వంశీకృష్ణ రూ.30 వేలు విలువ చేసే బెంచీలను పాఠశాలకు బహూకరించారు. హనుమాన్‌నగర్‌లో ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షుడు గుడపాటి జయరామచంద్రరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు: మండలంలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద గురువారం స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విమల కుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సరోజిని, ఎంపీడీవో శేషగిరిరావు జాతీయ జెండా వందనం చేశారు. ఉంగుటూరు, ఆత్కూరు పోలీస్ స్టేషన్‌ల వద్ద ఎస్ఐలు రవిచంద్ర, సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.



విజయవాడ రూరల్ మండలకార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి

ఉయ్యూరులో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

ఉయ్యూరు: జాతీయ భావం, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటుతూ ఉయ్యూరులో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, కార్మిక సంఘ కార్యాలయాలు, రాజకీయపక్షాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు వాడవాడలా స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ పలు చోట్ల జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చీలి కల్పన, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, సీడీసీ కార్యాలయంపై చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి కె.శ్రీహరి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు రవాణా శాఖ అధికారులు సుబ్బారావు, ఆయేషా బహుమతులు అందించారు. వాకర్స్ క్లబ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



హనుమాన్‌జంక్షన్‌లో జరిగిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు



కానూరులో స్వాతంత్ర దిన వేడుకల్లో పాల్గొన్న క్రీడాకారులు



రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వరి శ్రీదేవి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రసాదంపాడు సర్పంచ్ బాలాజీ గంగా రత్నం



గన్నవరంలో వేడుకల్లో పాల్గొన్న వాకర్స్



గన్నవరంలో తిరంగా ర్యాలీలో పాల్గొన్న వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు



వణుకూరు జగనన్న లే అవుట్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న సర్పంచ్, కాలనీ వాసులు



వీరవల్లి జెడ్పీ హైస్కూల్‌లో పతాక ఆవిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



కంకిపాడులో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ చిరంజీవి



కేసరపల్లి ఎంపీపీ స్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి



గన్నవరం సెయింట్‌జాన్స్ విద్యార్థుల విన్యాసాలు



మద్దూరులో స్వాతంత్ర్యదినోత్సవ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, చిన్నారులు



ఉయ్యూరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రవాణా శాఖ అధికారులు సుబ్బారావు, ఆయేషా

విద్యాశాఖ అధికారి కక్కుర్తి వ్యవహారం?

- పాఠశాలలకు చెల్లించవలసిన నిధులు స్వాహా
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసిన హెచ్‌ఎంలు

గన్నవరం: స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహణ నిమిత్తం మండలంలోని పలు పాఠశాలలకు చేరవలసిన నిధులను మండల విద్యాశాఖ అధికారి స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు గతేడాది నవంబర్ 3వ తేదీన విద్యాశాఖ రాష్ట్ర స్థాయిలో స్టేట్ అచీవ్‌మెంట్ సర్వే(ఎస్ఈఏఎస్-2023) నిర్వహించింది. సర్వేలో భాగంగా 3, 6, 9 తరగతుల్లో అభ్యసన సామర్థ్య పరీక్షలు నిర్వహించేందుకు మండలంలో 32 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేశారు. సర్వే నిమిత్తం వివిధ కళాశాలల నుంచి వచ్చిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు భోజనాలు, ఇతర ఖర్చుల నిమిత్తం



మండల విద్యాశాఖాధికారి కార్యాలయం

పాఠశాలలకు చెల్లించేందుకు రూ.28 వేల నిధులను విద్యాశాఖ కేటాయించింది. సదరు నిధులను మండల విద్యాశాఖ అధికారి-2 వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు జమచేశారు. అయితే సర్వే జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ సదరు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు, ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు ఆ నిధులు చేరలేదు. సదరు విద్యాశాఖ అధికారి కక్కుర్తి వ్యవహారంపై పలువురు ప్రధానోపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకరిద్దరు ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారులకు మౌఖిక ఫిర్యాదు చేయడంతో వారికి మాత్రం ఇటీవల నగదు చెల్లించినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధుల స్వాహా విషయంపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆరోపణలపై వివరాలు సేకరిస్తాం

స్టేట్ అచీవ్‌మెంట్ సర్వేకు సంబంధించి పాఠశాలలకు చెల్లించాల్సిన నిధులు ఎంఈఓ-2 బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. అయితే ఆమె పాఠశాలలకు చెల్లించలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయమై ఆమెను ప్రశ్నించగా కొంతమంది హెచ్‌ఎంల వివరాలు లేకపోవడం కారణంగానే జాప్యం జరిగినట్లుగా చెప్పారు. దీనిపై మరింత వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తాను.

-కె. రవికుమార్, ఎంఈవో-1